# సహనాభవతు

విరించి

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మంచం పట్టిన మానవత్వం | 13 |
| 2. | అతడే హితుడు | 23 |
| 3. | ఉత్తర కుమార విజయం | 34 |
| 4. | అమ్మా! నన్ను మన్నించు | 42 |
| 5. | ఆశ్రమ శ్రావణి | 52 |
| 6. | నాణానికి మరోవేపు | 62 |
| 7. | అమూల్య సంపద | 70 |
| 8. | కులాంతరం | 81 |
| 9. | చాపకింద నీరు | 90 |
| 10. | సహనాభవతు... | 102 |
| 11. | జీవన సత్యం | 112 |
| 12. | గుర్తుకొస్తున్నాయి... | 122 |
| 13. | పేగు బంధం | 127 |
| 14. | జననీ జన్మ భూమిశ్చ | 136 |
| 15. | నేను సైతం | 145 |
| 16. | దృక్పథం | 158 |

| | | |
|---|---|---|
| 17. | అంతా మామూలే! | 170 |
| 18. | అవును... గాంధీ కన్ను మూసాడు | 180 |
| 19. | ఋణానుబంధం | 188 |
| 20. | సాగర సంగమం | 200 |
| 21. | మనమే మారాలి | 214 |
| 22. | ఆర్తులే ఆప్తులు | 223 |
| 23. | కార్యేషుదాసీ... క్షమయా ధరిత్రీ | 233 |
| 24. | అన్వేషణ | 244 |
| 25. | ఒకరికి ఒకరు | 257 |

# మంచం పట్టిన మానవత్వం

పడాల రామిరెడ్డి వృద్ధుల ఆశ్రమంలోంచి కోపంగా విసవిసా నడిచి రావడం చూసి డ్రైవర్ కారు వెనుక డోర్ తీసి పట్టుకు నుంచున్నాడు.

''నమస్కారం అయ్యా!'' అన్న పిలుపుతో కారులో కూర్చోబోయిన రామిరెడ్డి ఆగివెనక్కి తిరిగి చూసాడు. తెల్లని లాల్చీ పైజామాతో సగం నెరిసిన జుట్టుతో సన్నగా పొడుగ్గా ఉన్న వ్యక్తిని చూసి 'ఎవరు నువ్వు?' అన్నట్లుగా తల ఎగరేసాడు.

''అయ్యా! నా పేరు దువ్వూరి శ్రీరామ చంద్రమూర్తి. అంతా నన్ను పంతులుగారు, దువ్వూరి శాస్త్రి అంటారు. ఈ వృద్ధుల ఆశ్రమంలోనే సేవ చేసుకుంటూ ఉంటాను. ఇక్కడ మంచం పట్టిన వాళ్లను జేర్చుకోరండయ్యా! ఇక్కడే కాదు ఈ చుట్టుపక్కల ఏ ఆశ్రమంలోనూ జేర్చుకోరండి'' అన్నాడు శాస్త్రి.

''అయితే?''

''తమ తల్లిగారిని చేర్చుకునే ఆశ్రమం నేను చూపిస్తాను. తమ విజిటింగ్ కార్డు ఇవ్వండి. రేపొచ్చి తమర్ని కలుస్తా'' అన్నాడు శాస్త్రి చిరునవ్వుతో వినయంగా.

టక్కున కార్లో కూర్చుని డోర్ వేసుకున్న రామిరెడ్డి మళ్లీ ఏమనుకున్నాడో జేబులోంచి కార్డు తీసి శాస్త్రికి ఇచ్చాడు. వెంటనే కారు రివ్వున దూసుకుపోయింది.

ఇది పదో కార్డు. శాస్త్రి గత రెండు నెలలుగా ఇదే కార్యక్రమంలో ఉన్నాడు. ఆశ్రమంలో చేర్పించడానికి వచ్చేవాళ్లలో చాలా మంది తల్లిదండ్రులు మంచం పట్టినవాళ్లే. సేవ చేసేవాళ్లు దొరకడం లేదని ఏ వృద్ధుల ఆశ్రమం వాళ్లూ మంచం పట్టినవాళ్లను చేర్చుకోవడం లేదు. శాస్త్రి గత ఆరేళ్లుగా ఆశ్రమంలోనే పనిచేస్తున్నాడు. వారిచ్చే నాలుగు వేలే కాకుండా, బయట ఆర్.యం.పి. డాక్టర్ అవతారంలో ఇంజెక్షన్లు పొడిచి పదో పరకో సంపాదిస్తాడు. పెద్ద కూతురు పెళ్లీడుకొచ్చింది. చిన్న కూతురు కాలేజీకి వచ్చింది. భార్య వాళ్లింట్లో, వీళ్లింట్లో వంటలు చేస్తుంది. సంపాదన 'లంక మేత గోదావరి ఈత' లాగుంది.

ఈ ఉద్యోగం కాకుండా ఏదైనా చెయ్యాలి. ఏం చెయ్యాలి? తన కొచ్చింది ఈ ఆశ్రమంలో వృద్ధులకు సపర్యలు చెయ్యడం. తనకు చేతనైన వైద్యం చెయ్యడం. తనే ఓ ఆశ్రమం పెడితే? ఆశ్రమం అంటే ఎన్ని సదుపాయాలు కావాలో తనకు తెలుసు. కానీ, తన ఆశ్రమం మిగతా వాటికి భిన్నంగా ఉండాలి. మంచం పట్టినవాళ్లను ఏ ఆశ్రమమూ చేర్చుకోవడం లేదు. వృద్ధులను చేర్చుకుంటాంగానీ, రోగుల్ని కాదు అంటున్నారు. తనే ఆ పనిచేస్తే? తనకెలాగూ వైద్యం తెలుసుకాబట్టి రోగులతో సమస్యలేదు. ఈ ఆలోచన రాగానే దువ్వూరి శాస్త్రి అలా వచ్చి నిరాశగా వెనుదిరిగేవాళ్ల విజిటింగ్ కార్డు తీసుకోవడం ప్రారంభించాడు. పడాల రామిరెడ్డితో పదికార్డులయ్యాయి. అంతకుముందు నిమ్మగడ్డ బాపినీడు చౌదరి, కలిదిండి సుబ్బరాజు, భమిడిపాటి రామశర్మ, బూసి కృపానందం, మహమద్ నజీర్ మొదలైన డబ్బున్న మారాజుల కార్డులు తీసుకున్నాడు. వాళ్లందరికీ డబ్బుంది. కానీ తల్లిదండ్రుల్ని చూసే ఓపిక, తీరిక లేదు. ఉన్నా వాళ్ల భార్యలకి ఆ కోరికలేదు. వృద్ధులు వాళ్ల దృష్టిలో వ్యర్థులు. అందుచేత తనెలా చూసినా వాళ్లు పట్టించుకోరు. మంచం పట్టినవాళ్లు కాబట్టి వీళ్లు వృద్ధులేకాదు, రోగులు కూడాను. వాళ్లేం తనని నిలదియ్యలేరు. తనకు తోచిన విధంగా చెయ్యొచ్చు. నాలుగు డబ్బులు వెనకేసుకోవచ్చు.

దువ్వూరి శాస్త్రి ఓ నిర్ణయానికి వచ్చాడు. సిటీ చివర అచ్చంపేట జంక్షన్ దగ్గర ఓ మూడు బెడ్‌రూంల ఇల్లు చౌకగా అద్దెకు తీసుకున్నాడు. గోడలకి సున్నాలు వేయించాడు. ఓ పది ఇనుప మంచాలు హాస్పిటల్స్‌లో పనికి రాక తీసేసినవి పాత ఫర్నిచర్ షాపులో కొన్నాడు. ఓ చెక్కబోర్డు మీద 'అమ్మ ఆశ్రమం, మంచం పట్టిన వారిని జేర్చుకొనబడును. కుల, మత లింగ విచక్షణ లేదు' అని రాయించాడు.

మర్నాడు దశమినాడు తన మోపెడ్ వేసుకొని పడాల రామిరెడ్డిగారి ఇంటికెళ్లి కలిసాడు.

''అయ్యా! మా అమ్మ చిన్నప్పుడే పోయింది. మా అమ్మ సేవ చేసుకునే అదృష్టం నాకు లేకపోయింది. ఆరు సంవత్సరాలుగా వృద్ధుల ఆశ్రమంలో ప్రతీ వ్యక్తిలోనూ నా తల్లిని చూస్తూ సేవ చేస్తున్నాను. ఆర్ఎమ్పీగా వైద్యం చేస్తున్నాను. ఆ ఆశయంతోను. ఆ అనుభవంతోను అచ్చంపేట జంక్షన్‌లో చక్కటి ఆశ్రమం పెట్టాను. ఒక్క పదిమందిని మాత్రమే జేర్చుకుంటున్నాను. మీలాంటి పుణ్యాత్ముల్ని కన్న